మాయాజాలం..!

పుట్ట గొడుగుల్లా మినరల్ వాటర్ ప్లాంట్లు.. నిబంధనలకు అతిక్రమించి వ్యాపారం.. ఆ నీరు తాగిన వారికి అనేక వ్యాధులు.. కరువైన అధికారుల పర్యవేక్షణ..

మినరల్స్ పేరుతో వనపర్తి జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరా దందా యథేచ్ఛగా సాగుతోంది. కనీస ధర రూ.5 ఉండగా దూరాన్ని బట్టి రూ.10 నుంచి రూ.30 అమ్ముతూ లక్షలు దండుకుంటున్నారు. కొందరు చారిటీలుచ ట్రస్టుల పేర్లతో వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తూ అడ్డదారుల్లో సంపాదిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలకు పన్ను మినాహాయింపులతో పాటు పలు రాయితీలు వర్తిస్తాయి. ఇలాంటి సంస్థలు ప్రజలకు మంచినీటిని చౌకగా ఇవ్వాల్సి ఉంది. కానీ అలా చేయకుండా చారిటీ పేరుతో ప్రభుత్వానికి వెళ్లే టాక్స్, జీఎస్టీలను ఎగరవేస్తున్నారు. *వనపర్తి ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త:*

అడ్డగోలుగా విక్రయాలు...

పట్టణ ప్రాంతాల్లో ఊపందుకుంటున్న మినరల్ వాటర్ దందా ప్రస్తుత పల్లెల్లో కూడా విస్తరిస్తోంది. పట్టణాల్లో, నగరాల్లోనే కాకుండా గ్రామాల్లో పుట్టగొడుగుల్లా మంచినీటి వాటర్ ప్లాంట్లు పుట్టకొస్తున్నాయి. మినరల్స్ పేరిట మంచినీటి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఇష్టారాజ్యంగా ప్లాంట్లు నిర్వహిస్తూ అపరిశుభ్రత నీరు నీరు అందిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. గతంలో ప్లాంట్ల నుంచి టిన్నులతో మంచినీటి ని అందజేసిన మినరల్ ప్లాంట్స్ వారు ప్రస్తుతం వాహనం పై పెద్ద ట్యాంకర్లతో నీటిని నింపుకొని తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో ఈ మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సుమారు రెండు మంచినీటి ప్లాంట్లు దర్శనమిస్తున్నాయి.

పరిశుభ్రత కరువు...

సమాజంలో నిత్యం ఇళ్లుచ కార్యాలయాల్లో ఉపయోగించే మంచినీటి క్యాన్లను ఎప్పటికప్పుడు విధిగా మార్చాలి కానీ రెండు మూడు సంవత్సరాల వరకు మార్చరు. మంచినీటి క్యాన్లపై రిజిస్టర్ అయిన సంస్థ పేరుతో లేబుల్ ఉండాలి కానీ అవి ఎక్కడ కనబడడం లేదు. ప్యాకింగ్ యూనిట్ స్టెరైల్‌గా, ఆపరేషన్ థియేటర్‌లా ఉండాలి కానీ అపరిశుభ్రత వాతావరణం నెలకొంటుంది. ఏడాదిలో 8నెలల పాటు ఎంత ఆదాయం ఉంటుందో వేసవి నాలుగు నెలల్లో రెట్టింపు ఆదాయం సమకూరుతుంది. వాటర్ ప్లాంట్ల దందాపై అధికారులు కన్నెత్తి చూడడం లేదు. దీంతో వాటర్ పాంట్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు లంచాలకు మరిగి ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కారాని నిబంధనలు...

వాల్టా చట్టం ప్రకారం భూగర్భ గనులు, జలవనరుల శాఖ అనుమతి తీసుకోవాలి, 500మీటర్ల పరిధిలో వేరు బోరు ఉండకూడదు. ఫ్యాక్టరీలు, రసాయన కర్మాగారాలకు దూరంగా బోర్లు ఏర్పాటు చేయాలి. స్థానిక సంస్థల నుంచి అలాగే ఆరోగ్య శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, కొలతల శాఖ, ఆహార భద్రత అధికారి, విద్యుత్, వాణిజ్య ప్నుల శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఏ ఒక్కరి అనుమతి లేకపోయినా సంబంధిత అధజకారులు ప్లాంట్ లను సీజ్ చేయాలి. ఐఎస్ఐ గుర్తింపు కూడా వాటర్ ప్లాంట్లకు ముఖ్యం. బీబీఎస్, ఐఎస్ఐ సర్టిఫికేట్లు పొందిన తరువాత ప్రతి ఏటా రెన్యువల్ చేయించుకోవాలి. ప్యూరిఫైడ్ చేసిన తాగునీరులో టోటల్ డిజల్వ్ సాల్వెంట్స్ టీటీఎస్ ఖనిజాలు స్థాయి లీటర్ కు 500మిల్లీగ్రాముల కంటే తక్కువ ఉండాలి. కానీ జిల్లాలో ఈ నిబంధనలు కానరావడం లేదు. ఐఎస్ఐ ప్రమాణాలు పాటించి ప్లాంట్ ఏర్పాటు చేస్తే కనీసం రూ.20లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. కానీ ఆ ప్రమాణాలు పాటించకుండా రూ.4-5లక్షలతోనే ఎడాపెడా ప్లాంట్లు పెట్టేస్తున్నారు.

పోలీసు పహరా మధ్య చిన్నోనిపల్లి ప్రాజెక్టు పనులు..

గద్వాల ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామ ప్రజలు 422 రోజుల పాటు వివిధ రూపాల్లో నిరసనగళం చేపట్టారు. 101 ప్యాకేజీ దగ్గర 16 ఏళ్ల తర్వాత మిగిలి ఉన్న 10 శాతం పనులు పోలీస్ పహారా మధ్య మళ్లీ పనులు ప్రారంభించారు.

పోలీస్ పహారా మధ్య పనులు ప్రారంభించిన దృశ్యం

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



నాడు దుర్గంధం... నేడు నందనవనం..!

ట్యాంక్ బండ్, శిల్పారామం పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- 3నెలల్లో అందుబాటులోకి శిల్పారామం
- హైదరాబాద్ నుంచి సైతం పర్యాటకులు వచ్చేలా చేస్తాం..
- పర్యాటక, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 19, ప్రభాత వార్త : గతంలో దుర్గంధభరితంగా, మురికి కూపంగా ఉన్న పెద్ద చెరువును సుందరనందన వనంగా తీర్చిదిద్దేందుకు గడిచిన ఐదేండ్ల నుంచి ఎంతో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం పర్యాటక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, టూరిజం మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్,బాంబే, అహ్మదాబాద్ నుంచి వచ్చిన టూరిజం కన్సల్టెంట్లతో మినీ ట్యాంక్‌బండ్, శిల్పారామాన్ని సందర్శించారు. నెక్లెస్ రోడ్డు, ఐలాండ్, ట్యాంక్ బండ్ సుందరీకరణ శిల్పారామం పనులను పరిశీలించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పెద్దచెరువు ప్రాంతం గతంలో దుర్గంధభరితంగా ఉండేదని, కాలు పెట్టడానికి కూడా సందు లేకుండా మురికి తుమ్మచెట్లు, కంప, చెత్తాచెదారం ఉండేదని, అలాంటిది ఎలాగైనా నందనవనంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే శిల్పారామం, మినీ వండర్‌లా, అడ్వెంచర్ పార్క్,ఫుడ్ కోర్టులు వంటివి ఏర్పాటు చేసి మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ కృషితో రానున్న మూడు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్ల తెలిపారు.పట్టణ వాసుల ఆరోగ్యం దృష్ట్యా 4 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల తన విదేశీ పర్యటన సందర్భంగా ఇతర దేశాల్లో స్థిరపడిన జిల్లాకు చెందిన వారు ఐటీ కారిడార్‌లో స్టార్టప్‌లు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించడం జరిగిందని వారు త్వరలోనే వారు పరిశ్రమలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్‌సుల్తానియా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణానికి శిల్పారామం, నెక్లెస్ రోడ్డు,ట్యాంక్‌బండ్ కీలకంగా మారనున్నాయని, ఇప్పటికే 90శాతం పనులు పూర్తయ్యాయని , సుందరీకరణ పనుల్లో భాగంఆ బొంబాయి, అహ్మదాబాద్ నుంచి నిపుణులను పిలిపించినట్లు తెలిపారు.రామన్‌పాడు పైప్‌లైన్ ద్వారా అబ్దుల్ ఖాదర్ దర్గా మీదుగా, బస్ డిపో వెనుక నుంచి ట్యాంక్‌బండ్‌లోకి నీటిని వదిలే విషయమై మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌తో చర్చించారు.మంత్రి వెంట ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి,ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీర్ మనోహర్, మున్సిపల్ ఇంజినీర్ బెంజిమన్,కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్ ఉన్నారు..

హన్వాడకు రూ.292కోట్ల సంక్షేమం..

- గడిచిన ఎనిమిదేండ్లలో ఎంతో అభివృద్ధి
- పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 19,ప్రభాతవార్త : గడిచిన ఎనిమిదేండ్లలో ఒక్క హన్వాడ మండలానికే సంక్షేమం కింద రూ.292 నిధులు ఖర్చు చేసినట్లు పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం హన్వాడమండల ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 1619 మందికి రూ.14కోట్ల15లక్షల33వేల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో రూ.200 ఉన్న పెన్షన్ నేడు రూ.2000 చేసినట్లు గుర్తుచేశారు. 2014 కు ముందు పెన్షన్ల కింద నూ.4821మందికి రూ.కోటీ 35 లక్షలు ఇవ్వగా 2014 తర్వాత 6203 మందికి సుమారు రూ.16కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు పేదపెండ్లిళ్లకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. దళితబంధు పథకం కింద 35 మంది లబ్ధిదారులకు రూ.3కోట్ల 50లక్షలు, రైతుబంధు కింద 15539 మంది రైతులకు 132.77కోట్ల రూపాయలు రైతుబీమా కింద 271 కుటుంబాలకు రూ.13 కోట్ల 55లక్షలు అందజేసినట్లు తెలిపారు. త్వరలో పాలమూరు -రంగారెడ్డి పథకం కింద హన్వాడ మండలానికి సాగునీరు తీసుకొస్తామని, కాలువలు, చెరువులకు నీళ్లు మళ్లించి సస్యశ్యామలం చేస్తామన్నారు. అనంతరం నాయినోనిపల్లిలో రూ.20లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు,జెడ్పీటీసీ విజయనిర్మల,కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ, ఎంపీడీవో ధనుంజయ, తాసిల్దార్ బక్క శ్రీనివాసులు పాల్గొన్నారు.

లీకేజీకి కారణమైన కెటిఆర్ వెంటనే రాజీనామా చేయాలి...

కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ చౌరస్తాలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

నారాయణపేట ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రూప్ 1 పేపర్ లీకేజీకి సంబంధించి నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కెటిఆర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని అదేవిధంగా టిఎస్‌పిఎస్సీ యంత్రాంగాన్ని బర్తరఫ్ చేయాలని ఇందుకు కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన విధానంలో ప్రతి అంశంలో దోపిడికి గురిచేస్తుందన్నారు. నిరుద్యోగ యువత ఎన్నో ఆశలతో గ్రూప్ 1కు ప్రిపేర్ అవుతున్న సందర్భంలో పరీక్షలు రాసే సమయంలో ఈ విధంగా నిరుద్యోగుల ఆశలను అడియాశలు చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ వస్తేప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత నిరుద్యోగులను విస్మరించిన కెసిఆర్ ప్రభుత్వానికి నిరుద్యోగ యువత రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమన్నారు. యువత అనుకుంటే ఎన్నో ప్రభుత్వాలను కూల్చిన సందర్భాలు చూపడడం జరిగిందని, ప్రతి యువతీ యువకుల వెన్నంటి ఉంటూ వారి హక్కుల కొరకు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటూ వారి హక్కుల కొరకు కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ ఉంటుందని నిరుద్యోగులు నిరుత్సాహ పడకుండా మీ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మీకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి (మాజీ పిసిసి అధికార ప్రతినిధి), బి. గణేష్‌కుమార్, మండల అధ్యక్షుడు గొల్లపల్లి నారాయణ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రవికుమార్ టౌన్ అధ్యక్షుడు, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్, జి. రవికుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, కల్లూరి గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, వాకిటి శ్యామ్, వాకిటి భీమేష్, ఓబ్లేష్, రమేష్, బాలు, బహదూర్, సుదర్శన్, నరసింహ, రాము, ప్రభు, మక్తల్ మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

కాంగ్రెస్ వస్తేనే పేదల కష్టాలు తీరుతాయి..!

- హాత్ సే హాత్ జోడో యాత్ర తెలంగాణ ఇన్‌చార్జి గిరీశ్ చోడాంకర్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 19,ప్రభాతవార్త : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలను, రాహుల్ గాంధీ సందేశాన్ని గడప గడపకు తీసుకెళ్లేందుకే హాత్ సే హాత్ జోడో యాత్రను తెలపెట్టడం జరిగిందని హాత్ సే హాత్ జోడో యాత్ర తెలంగాణ ఇన్‌చార్జి గిరీశ్ చోడాంకర్ తెలిపారు. మహబూబ్‌నరగ్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యాత్ర తెలంగాణలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, రుణమాఫీ చేస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్విస్ బ్యాంకుల్లోని నల్లధనం తీసుకొచ్చి పేదల ఖాతాలో జమ చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని మోసం చేశారని గుర్తుచేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా అప్పులు చేసి ఖాజనా దివాలా తీసేలా చేశాయన్నారు. ఉద్యమం సమయంలో తెలంగాణ ఏర్పాటే తన లక్ష్యమని, నా కుటుంబానికి పదవులు వద్దని చెప్పి నేడు కొడుకు, కూతురు,అల్లుడు,మేనల్లుడు ఇలా కుటుంబం మొత్తానికి పదవులు కట్టబెట్టి యూ టర్న్ ముఖ్యమంత్రిగా మిగిలారని దుయ్యబట్టారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో చేసిన అవినీతి చాలదన్నట్లు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంకు పాల్పడ్డారని, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో కేటీఆర్ అనుచరుల హస్తం ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రావు,ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు సంజీవ ముదిరాజ్,కాటం ప్రదీప్‌కుమార్,సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గిరీశ్ చోడాంకర్, చిత్రంలో జిఎంఆర్

నిఖితది ముమ్మాటికి హత్యే...

- హత్యకు కారకులపై మమకారమెందుకు.?
- ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్న యాజమాన్యం
- నిందితులకు మద్దతిస్తున్న గురుకుల యాజమాన్యం, పాలకపక్షం నేతలు...
- పోలీసుల తీరుపై పోలీస్‌స్టేషన్ ఎదుట భైఠాయించిన ప్రతిపక్షాలు

ర్యాలీగా వస్తున్న అఖిలపక్ష నాయకులు

అచ్చంపేట, మార్చి 19 ప్రభాతవార్త:అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న మన్ననూరు గ్రామంలోని గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నిఖతది ఆత్మహత్య కాదని, ముమ్మాటికి హత్యేనని హత్యకు కారకులైన వారిపై పాలకులు, గురుకుల యాజమాన్యం చర్యలు తీసుకోకపోగా మమకారమెందుకు చూపిస్తున్నారని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రశ్నించారు. ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ముందు గురుకుల యాజమాన్యం, స్థానిక పోలీసుల వ్యవహార తీరుపై అచలపక్షం ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మోపతయ్య, కొయ్యల శ్రీనివాస్‌తో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొని నిఖతకు జరిగిన అన్యాయానికి న్యాయం జరిగేవరకు పోరాటం చేపడుతామని వారు హెచ్చరించారు. నిఖత మృతికి కారణమైన వారిపై నేటికి కూడా కేసు నమోదు చేయకుండా చర్యలు కూడా తీసుకోకపోవడం బాధిత కుటుంబానికి న్యాయంచేసి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని,సంఘటన చోటు చేసుకున్న నాటి నుంచి నేటి వరకు గురుకుల యాజమాన్యం, పోలీస్ అధికారులు మృతికి గల కారణాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నం చేయకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల విద్యార్థులపై నిరంతరం ఏదో ఒకచోట హత్యచారాలు,దాడులు,హింసలు చోటు చేసుకుంటున్న బంగారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని,నిఖత హత్య విషయంలో బాధిత కుటుంబానికి న్యాయం కోసం పోరాటం చేసిన నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడమేమిటని వారు ప్రశ్నించారు. నిఖత మృతికి గల కారకులను తెలుసుకొని నిఖత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రతిపక్షాల గగ్గోలు పెడుతుంటే పోలీసులు, పాలకులు, గురుకుల యాజమాన్యం హత్యను ఆత్మహత్యకు చిత్రీకరించి వారి కుటుంబానికి అన్యాయం చేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆ కుటుంబానికి న్యాయం జరగాలని పోరాటం చేస్తే సహకరించాల్సిన పోలీసులు కేసులు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ప్రతిపక్షాల నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేసి శాంతిభద్రతలను కాపాడటంలో పోలీస్ అధికారులు దృష్టి సారించి నిఖత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలి కానీ ప్రజా ప్రతినిధుల మెప్పు కోసం విధి నిర్వహణ చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ప్రణీత, లింగాల ఎంపీపీ లింగమ్మ, నాయకులు పాండురంగారెడ్డి, కాశన్నయాదవ్, ఎల్ల స్వామి, మల్లిఖార్జున్, ఖాసీం, హరినారాయణగౌడ్, అచ్చిరెడ్డి, శివశంకర్, చందు తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ ముందు భైఠాయించిన అఖిలపక్ష నాయకులు

శ్రీరామ నామ స్థూపాన్ని దర్శించుకున్న సీఎం యోగి అదిత్యనాథ్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 19 ప్రభాతవార్త:అయోధ్య క్షేత్రం శ్రీరామచంద్రుడి జన్మస్థలం అసర్పిభవన్ వద్ద నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు నిర్మించిన 28 కోట్ల లిచత నామ స్థూపాన్ని ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి అదిత్యనాద్, విశ్వహిందు పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు రామ మందిర నిర్మాణ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థూపం వద్ద శ్రీరామచంద్రుడి ప్రత్యేక పూజలు చేసిన సీఎం యోగి అదిత్యనాద్ మాట్లాడుతూ 28 కోట్ల లిచత నామ స్థూపాన్ని నిర్మించడం చాలా సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రామభక్తుడని, వారి సంకల్ప దీక్షలో భాగంగా కొన్ని రోజులుగా 28కోట్ల లిచత నామ స్థూపాన్ని నిర్మించి 28కోట్ల శ్రీరామనామ జపం యొక్క పుస్తకాలను ప్రతిష్టించి సాక్ష్యత్తు శ్రీరాముచంద్రుడి విగ్రహాలను 5 రోజుల పాటు వేద పండితులచే హోమ కార్యక్రమాలతో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులకు సీతమ్మ తల్లి, రామచంద్రుడి, హన్మంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సీఎం యోగి అదిత్యనాథ్‌ను గజమాలతో సన్మానించారు. అదే విధంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులను సీఎం యోగి అదిత్యనాద్ సన్మానించి మెమోంటోను బహుకరించారు. కార్యక్రంలో డీసీసీబీ జక్కా రఘునందన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎం యోగి అదిత్యనాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే మర్రి దంపతులను సన్మానించి మెమోంటో బహుకరిస్తున్న సీఎం యోగి అదిత్యనాద్

రెండో విడత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త : రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఇప్పటివరకు ఒకలక్షా 30 వేల 202 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. కంటి వైద్య పరీక్షలకు అర్హులైన వారిలో ఇప్పటివరకు 52 శాతం ప్రజలు కంటి పరీక్షలు కంటి వెలుగు కార్యక్రమం కింద పూర్తి పరీక్షలు చేసుకున్నట్లు ఇందులో 62,494 మంది పురుషులు, 67,708 మంది మహిళలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు వైద్య పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకుగాను ఇప్పటివరకు 85 గ్రామ పంచాయతీలలో కంటి వైద్య పరీక్షలను పూర్తి చేసినట్లు తెలిపారు. 17 గ్రామ పంచాయతీలలో కార్యక్రమం పురోగతిలో ఉందని, 84మున్సిపల్ వర్డులకు గాను 56 వార్డులలో కంటివెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 28 మున్సిపల్ వార్డులలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 15,804 మందికి రీడింగ్ కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 5,725 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందులో 40 సంవత్సరాలలోపు ఉన్నవారు 1897 ఉండగా, 40 సంవత్సరాల పైబడిన వారు 13,818 మంది ఉన్నారని తెలిపారు. 16,336 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇచ్చేందుకు గుర్తించామని, ఇందులో 5725 ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 10,611 మందికి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. 98 వేల రెండువందల ముప్పై రెండు మందికి ఎలాంటి కంటి సమస్యలు లేనివారిగా కంటి వైద్య పరీక్షల సందర్భంగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కేటీఆర్ రాజీనామా చేయాలి..

మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి..

పెద్దమందడి,మార్చి 19 ప్రభాతవార్త: ఉద్యోగ ప్రశ్నాపత్రాల లీకేజీ చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలంటూ మాజీ మంత్రి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేపర్ లీక్ వ్యవహారానికి సంబందించి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పేపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్ రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేవారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ విద్యార్థి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు మన్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటయ్య యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి, నాయకులు

జోడోయాత్రలో కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్

దేవరకద్ర,మార్చి 19 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్రలో దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవా మాజీ పీసిసి అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ హాథ్ సే హాథ్ జోడో ఇంచార్జి గిరిష్ చోడంకర్,డీసీసీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డితో కలసి ఆయన ఆయా గ్రామాలలో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వారికి పలు హామీలను ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పాలమూరు జిల్లాకు వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ హాథ్ సే హాథ్ జోడో ఇంచార్జి గిరిష్ చోడంకర్‌ను ప్రదీప్‌గౌడ్ ఘనంగా సన్మానించారు.

నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో గొంగళ్ల రంజిత్‌కుమార్

గద్వాల ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త : గట్టు మండలంలోని సల్కాపురం గ్రామ శివారులో నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.పాదయాత్రలో భాగంగా ఆదివారం గట్టు మండలంలోని సల్కాపురం గ్రామ శివారులో రైతుకు సాయంగా గడ్డపార పట్టి పునాది నుండి రాళ్లు తీసి ఆ రాళ్లను ట్రాక్టర్‌కు వేసి సహాయం చేశారు.

మన్యంకొండలో ఆకట్టుకొన్న నాటకప్రదర్శన..

దేవరకద్ర,మార్చి 19 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకొంది. రత్నమాల బ్రహ్మానందచారి నాటకఅకాడమి భూత్పూర్ శాఖ అధ్వర్యంలో ఈ నాటక ప్రదర్శన నిర్వహించారు.పూజ అనంతరం ఈ నాటకాన్ని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,ఈఓ శ్రీనివాసరాజులు ప్రారంభించారు. ఈ నాటకంలో శ్రీనివాసరాజు,రామశర్మ,కొండన్న,రాధిక,నరసిం హ్ములు,గాల్‌రెడ్డి,శంకర్ కళాకారులు ఆయా పాత్రలను పోషించారు. కళాకారులు తమతమ పా త్రల్లో లీనమై ప్రదర్శించి ఆయా పాత్రలకు న్యాయ ం చేశారు. వివిద ప్రాంతాలనుండి వచ్చిన భ క్తులు ఈ నాటకాన్ని తిలకించారు. ఈ సందర్భంగా నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులను దేవ స్థానం తరపున ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ పూజ్య రమణానందగిరి స్వామి ఆరాధన మహోత్సవాలు

-వైభవంగా మహాత్ముల సన్మానం

దేవరకద్ర,మార్చి 19 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం నార్లోనికుంటలోని శ్రీ పూజ్య రమణా నందగిరి స్వామివారి 12వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ప్రతి ఏడాది గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం పక్కనున్న స్వామి దేవస్థానంలో స్వామి వారి ఆరాధన మహోత్సవాలను నార్లోనికుంటలో ఘనంగా ఎంతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఆరాధన మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. హైద్రాబాద్‌లోని జుమ్మెరాత్‌బజార్ వద్దనున్న ఆత్మభోధాశ్రమ పీఠాదిపతులు,శివరామకోటియజ్ఞ కార్యనిర్వహణ అధ్యక్షుడు శ్రీ సదానందయోగీశ్వరుల వారి అధ్వర్యంలో ఈ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.

వైభవంగా మహాత్ముల సన్మాన ం.. ఉత్సవాలలో స్వామివారి సన్నిధిలలో రెండవరోజు ఉత్సవ నిర్వహకుడు యాదయ్యచారి అధ్వర్యంలో మహాత్ముల సన్మాన ం కార్యక్రమంతో ఆరాధన మహోత్సవాలు ముగిసాయి.అలాగే మహాత్ముల ఆధ్యాత్మిక ప్రసంగాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రమణానందగిరి స్వాముల వారి శిష్యబృందం అధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడ నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాండురంగచార్యులు, జగదీశ్వరస్వామి,శివమ్మమాత,జ్ఞానేశ్వరస్వాములు హాజరయ్యారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తుల ఈ ఆరాధన మహోత్సవాలకు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి దేవస్థానం ముందు పచ్చని పందిరి వేశారు. రంగురుంగు విధ్యుత్ బల్బులతో దేవస్థానాన్ని శోభాయమానంగా ముస్తాబుచేశారు. స్వామివారిని పూలతో అలంకరించారు.

బిఆర్ఎస్‌ది అసమర్థ పాలన

మద్దూర్,మార్చి 19 ప్రభాతవార్త : టీఎస్‌పిఎస్సీ పేపర్ లీక్ విషయంపై తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేర కు మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కాంగ్రెస్ నాయకులు కొందరు మాట్లాడుతూ టీఎస్‌పిఎస్సీ పరీక్ష పత్రం లీక్ చేయడం అంటే తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం, వారి కుటుంబాలు పెట్టుకున్న ఆశన్ని నిరాశలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం పేరుకు నోటిఫి కేషన్లు వేస్తుంది. దొంగచాటున లక్షలకు ఉద్యోగాలను అమ్ముతున్నారు.ఒక పరీక్ష కూడా సం పూర్ణంగా విధించలేని ప్రభుత్వం తెలంగాణలో ఉంది. ఇటువంటి ప్రభుత్వం ఉన్నంతవరకు తె లంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావు. డబ్బులు ఉన్నవారికి మాత్రమే ఉద్యోగాలు వస్తా యి.ఇది దొంగలరాజ్యం,దోపిడిరాజ్యాన్ని చేస్తున్నారన్నారు. టీఎస్‌పిఎస్సీ పేపర్ లీక్‌చేసిన వారిని వెంటనే దర్యాప్తు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఇటువంటి ప్రభుత్వము గ తంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రఘుపతిరెడ్డి, ఎంపి పి విజ యలక్ష్మి, సంజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, భీములు, వెంకటయ్య, అల్లిపురం రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పెద్దమల్లు, రహీం, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

గద్వాల రూరల్ ఎస్పైఆనంద్

గోనుపాడు యూత్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 క్రికెట్‌ను ప్రారంబించిన ఎస్పై

గద్వాల ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త : మండలంలోని గోనుపాడు గ్రామంలో గోనుపాడు యూత్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 క్రికెట్‌కు ముఖ్య అతిథిగా గద్వాల రూరల్ ఎస్పై ఆనంద్ విచ్చేసి ప్రా రంభించారు.ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండలన్నారు. విద్యార్థులు చదువు తోపాటు క్రీడా రంగంలో రాణించా లని క్రీడలు ఆడడం వల్ల శారీరక ఆరోగ్యం, మంచి ఆరోగ్యం జ్ఞానం లభిస్తుందన్నారు. గోనుపాడు యువత క్రీడాకారులు వాలీ బాల్ క్రికెట్, కబడ్డి, ఫుట్‌బాల్ వంటి క్రీడల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచిగా రాణించాలని సల హాలు,సూచనలు చేశారు. సరైన శిక్షణ లేకపోయినా క్రీడాకారులు ఈ స్థాయిలు ఉన్నారు. మున్ముందు కూడా మంచి ప్రతిభ కనబ ర్చాలని తెలిపారు. క్రీడాకారులు గెలుపోట ములు సమానమే గెలిచినా, ఓడినా నిరుత్సాహ పడకూడదని విజయానికి నాంది అన్నారు. కార్యక్రమంలో డీలర్ ఖాజా, మాలిక్, రూక్‌మత్, అంజి, గోనుపాడు యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు పై ప్రభుత్వం ప్రకటన చేయాలి..

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సూర్యవంశం రాము

వీపనగండ్ల,మార్చి 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలో మండల డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ సమావేశం జరిగింది. తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్, రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటన తెలంగాణ ఉద్యమంలో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ రవాణా రంగాలో అన్ని రంగాల కార్మికులతో పాటు రవాణా కార్మికులు కూడా పాల్గొన్నారని, తెలంగాణ వస్తే మా బ్రతుకులు బాగుపడతాయని, ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశించారు. కానీ ఈ ప్రభుత్వం వారి సమస్యల్ని పరిష్కరించకపోగా వారిపై విపరీతమైన చలాన్లు, పెనాల్టీలు వేస్తుందని ఆరోపించారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా రవాణా వాహనాల పన్ను రూ.3కోట్ల బకాయి ఉందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యాత్రాంగం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, 200% అపరాధ రుసుము వసూలు చేయడం సమజసం కాదని, ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆదాయాలు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికుల్ని ఈ విధంగా వేధించడం ఎలా సమంజసం అని ప్రశ్నించారు. ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ బోర్డుని వెంటనే ఏర్పాటు చేయాలని మోటార్ వెహికల్ ఆక్ట్ 2019ని సవరించాలని డిమాండ్ చేశారు. ఏదైన ప్రమాదం జరిగి గాయపడితే, జబ్బు చేస్తే ఆదుకునే దిక్కులేదని, వీరి సంక్షేమానికి ఏస్కీములు లేవని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశ జీడీపీ లో 4% వాట అందిస్తున్న రవాణా రంగాన్ని ప్రభుత్వాలు అశ్రద్ధ చేస్తున్నాయని, ఏమైనా ప్రమాదాలు జరిగి గాయాలపాలైన ఆదుకునే దిక్కులేక రవాణ రంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదొర్కొంటున్నారని తెలిపారు.

ట్రాన్స్పోర్ట్ కార్మికులు లేకపోతే పనులు ముందుకు సాగవని, అంత కీలకమైన వృత్తిలో ఉన్న రవాణా రంగా కార్మికులు, నిత్యం ప్రమాదాకరమైన జీవితాన్ని గడుపుతూ కూడా దేశానికి సర్వీస్ చేస్తున్నారని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమానికై పునుకోవాల్సిన బాద్యత రాష్ట్ర ప్రభుత్వాలై ఉందని ఉందని అన్నారు. అంతేకాక పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు పెంచుతూ మన ఆదాయాలను కొల్లగొడుతున్నారని,ఈ బారాలకు వ్యతిరేకంగా డ్రైవర్స్ పోరాడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా చూస్తూ భారాలు వేయడం తగదని అన్నారు. 2019 మోటర్ వాహన చట్టంలో తెచ్చిన సవరణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియర్ జిల్లా ఉపాధ్యక్షులు జీప్ కురుమయ్య, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, డ్రైవర్స్ యూనియన్ మండల నాయకులు శంకర్, కుమార్, రాంబాబు, రాజు, వీరస్వామి, మధులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ వ్యవహారం ప్రభుత్వ కనుసైగల్లోనే...

యువత..బారాస ప్రభుత్వాన్ని లీక్ చేయాల్సిన సమయం ఆసన్నమైంది..

ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి..

రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు,మార్చి 19 ప్రభాతవార్త: సింగరేణి పరీక్ష, కానిస్టేబుల్ పరీక్షల్లో అవకతవకలు, గ్రూప్-1 పరీక్ష పత్రాలు చౌన్ ప్లానింగ్ పరీక్ష పత్రాల లీక్‌లతో రాష్ట్ర ప్రభుత్వం యువతతో చెలగాట మాడుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌వర్ధన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సమయంలో పోలీసులు అడునడకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ్‌వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ భారాస ను ఇంకా 5,6 నెలల్లో భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. యువత అధైర్య పడొద్దని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని దీమా వ్యక్తం చేశారు. ఈ లీకేజీ వ్యవహారం పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యనరకమంలో డీసీసీ కార్యదర్శి మొగిలి సత్యరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్యం, బుచ్చన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రమొని రాములు యాదవ్, నరేందర్, రణధీర్ రెడ్డి, ధూపం సర్వేష్, మాజీ డైరెక్టర్ రాములు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు, నరసింహ నాయుడు, మైనార్టీ సెల్ అధ్యక్షులు జాంగీర్, యూత్ అధ్యక్షులు భాను, టౌన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.షకీల్, గౌని యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఆనంద్ సాగర్, రాజగౌడ్, బోటు శ్రీను, బాలచందర్ కోటి గౌడ్, గంధం అంజి,శివ కుమార్, ఎస్ఎస్‌యుఐ అధ్యక్షులు అనిల్, సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమం ఢిల్లీ జయప్రదం చేయండి..

జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వీపనగండ్ల,మార్చి 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సీఐటీయు వ్యవసాయ కార్మికసంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రజా సంపద మొత్తం దోచి బడా కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా రాయితీల రూపంలో ఇస్తుందని, ప్రజా సంక్షేమ పాలనను గాలికి వదిలేసిందని అన్నారు. పేదరికం, నిరుద్యోగం లాంటి రంగాల్లో భారతదేశ ప్రతిష్ట ను దిగజార్చే విధంగా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. మత విద్వేష రాజకీయాలతో లబ్దిపొందాలని బీజేపీ చూస్తుందని వారు ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మిక వర్గానికి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉపాధిహామీ చట్టానికి నిధులు పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరంలో200 రోజులు కల్పించాలని రోజూ రూలీ రూ.600 ఇవ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామి నాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని, వ్యవసాయ మార్కెట్ లో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని అన్నారు. పెరిగిన ధరలను అదుపు చేయాలని, పెంచిన పెట్రోల్, డీజీల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు. ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, తదితర డిమాండ్‌ల సాధన కోసం ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్సణ ర్యాలీ లో ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్‌పాష, రైతు సంఘం నాయకులు సిహెచ్‌వెంకటయ్య,నిరంజన్, రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీను, సత్యం, సీఐటీయు కార్యదర్శులు రామన్ గౌడ్, బత్తుల రాముడు,కమల,సుజాత,సువర్ణ,మహేశ్వరి,పద్మమ్మ వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

పేపర్ లీకులపై నిరసన వ్యక్తం చేస్తూ కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం..

కేటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి టౌన్,మార్చి 19 ప్రభాతవార్త: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు, మండల్లాలో, గ్రామాల్లో నూ కేటీఆర్ దిష్టిబొమ్మ ను దహన కార్యక్రమం నిర్వహించారు. వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్ లో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్, జందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ పీఎస్‌సీ పేపర్ లీకేజీ లపై కాంగ్రెస్ పార్టీ క్షేస్థాయి ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన అధ్వాన్నంగా మారిందని, ఉద్యోగాల కోసం ఉమ్మడి రాష్ట్రంలో సరైన న్యాయం జరగడం లేదని దశాబ్దాల పాటు యువత పోరాటం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. జీవితాలను త్యాగం చేసి ఉద్యమిస్తే తల్లి సోనియమ్మ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కానీ , కేసీఆర్ కేటీఆర్ పాలనలో తెలంగాణ లో ఉద్యోగ నియామకాలు అపహాస్యంగా పరిణమించాయని అన్నారు. ఉద్యోగ నియామకాల్లో అవినీతి డబ్బులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. తాజాగా టీఎస్ పీఎస్‌సీ టౌన్ ప్లానింగ్ పరీక్ష పత్రాల లీక్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. కేటీఆర్ అవినీతి, అడ్డగోలు పాలన, కుటుంబ సభ్యులు ఉద్యోగాలను అమ్ముకొని యువత పొట్టగొట్టి కోట్లు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్ పరీక్ష పత్రాల లీక్, సింగరేణి పత్రాలు లీక్, ఎస్సై కానిస్టేబుల్ పరీక్షల్లో అవకతవకలు, గ్రూప్-1 పత్రాలు లీక్ ఇలా ఈ లీక్‌లు ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలని, కేటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నిల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీస డెలిగేట్ డి.కిరణ్ కుమార్, ఓబీసీ చైర్మెన్ మణ్యంకొండ, మైనార్టీ అధ్యక్షులు సమద్, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, బాబా, ఎల్లన్న, మెంటెపల్లి రాములు, రవి, అల్టా నసీర్, లక్ష్మయ్య, బీమ్ సాగర్, వనపర్తి పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్పోరేట్ విధానాలను వ్యతిరేకించండి..

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

వనపర్తిటౌన్,మార్చి19 ప్రభాతవార్త:భారతదేశంలో బీజేపీ మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షుమం మత సామరస్యం, ప్రజాస్వామ్య, సామాజిక న్యాయం కోసం సీపీఎం అచల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 24 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరగనున్నాయి. ఈ యాత్రకు సంబందించిన పోస్టర్ ను వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్‌చౌరస్తాలో సీపీఎంపార్టీ జిల్లాకార్యదర్శి ఎండి. జబ్బార్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి అన్ని జిల్లాలను కలుపుకొని జరిగే యాత్రలో రాష్ట్ర, జిల్లా నాయకత్వం ప్రజలను చైతన్యచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యనరకమంలో ప్రజలు ప్రజాస్వామికవాదులు, తాత్విక వాదులు, మేధావులు. యువత, మహిళలు, పెద్దఎత్తున భాగస్వాములై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోదీ అమిత్ షాల నేతృత్వంలో కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని కట్టబెడుతూ ప్రజలపై భారాలు, మోపుతూ, 23కోట్ల మందిని పేదలుగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని, సంస్కృతాన్ని రుద్దడం, విద్యను కాషాయికరణ చేయడం, ఒకే మతం అంటూ హిందూ మతాంతర దాడులు, దౌర్జన్యాలు చేయడం, దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బీసీ లపై నిత్యం దాడులు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తూ, న్యాయ వ్యవస్థను కూడా భ్రష్టు పట్టించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలను చైతన్యం చేసి సంఘటిత పోరాటాలు సిద్ధం చేయడానికి జరుగుతున్న యాత్రలో ప్రజలంతా భాగస్వాములు కావాలని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జిల్లా నాయకులు జి.దేవేందర్, కురుమయ్య, పరమేశ్వర చారి, రమేష్, మదన్, ఉమ, సాయిలీల, గట్టన్న, బీసన్న, మండ్ల బాలస్వామి, చుక్క పెంటయ్య, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

వెల్టూరు గ్రామంలో ముసలి పట్టివేత..

పెద్దమందడి,మార్చి 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో భారీ ముసలి పట్టుకున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి పొలంలో ముసలిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వరి పంటల్లో భారీ ముసలిని చూసి గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. దీంతో స్నేక్ సాగర్ సొసైటీ, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థుల సహకారంతో భారీ ముసలిని పట్టుకొని కృష్ణ నది లో వదిలినట్లు వారు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..

అందించిన ఇప్పటూర్ ఎంపిటిసి లక్ష్మిభాయ్ కుమారుడు నవనీత్‌రావు

నవాబ్‌పేట, మార్చి 19 ప్రభాతవార్త : మండలంలోని ఇప్పటూర్ గ్రామానికి చెందిన 1వ తరగతి చదువుతున్న బుర్ర సింధుజ (6) హఠాత్తుగా మరణించడం జరిగింది. వారి మృతికి సంతాపం తెలిపిన ఇప్పటూర్ నవనీత్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తండ్రి బుర్రమహేష్‌కు రూ.5116ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ యాదయ్య, ఐకెపి గోపాల్, దేవాలయ కమిటి ఛైర్మన్ కె. ప్రకాష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చెన్నయ్య, ఆర్ఎంపి డా.నాయబాబా,ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ మహేష్, సత్యం, శేఖర్, బాల్‌రాజు,బుచ్చయ్య, శివ, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...

గండీడ్,మార్చి 19 ప్రభాతవార్త : తాము చదివిన పాఠశాలను మళ్లీ ఒకసారి చూసుకుని ఆనంద భాష్పాలతో ఒకరినొకరు కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గండీడ్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల 2001, 2002 విద్య అనేది ఒక విజ్ఞానం లాంటిదని గండీడ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఎంతో మంది ప్రయోజకులు అయ్యారని ఈ సభ దృష్టికి తీసుకువచ్చారు. సమాజసేవ చేయడంతోనే మనసుకు ప్రశాంతత వస్తుందని సూచించారు. చాలా రోజుల తర్వాత అందరు కలిసి ఒకరికి ఒకరు ఆనందం పంచుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం..

అమరచింత,మార్చి 19 ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్ లీక్ వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని పీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. ఆదివారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమరచింత బస్టాండ్ లో నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మద్యం ఫాసులపై ఉన్న శ్రద్ధ టీఎస్ పీఎస్‌సీ పై పర్యవేక్షణ లేకపోవడం వల్ల పేపర్ లీక్ అయిందని, పేపర్ లీక్ కు కారణమైన రాష్ట్ర మంనరతి కేటీఆర్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోయారని విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, మొగిలి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.జి.మహిందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధనయక్షుడు ఎస్.ఎమ్.అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శ్యామ్, పి.విష్ణు, తులసి రాజు, తౌఫిక్, పరమేష్ , శ్రీనివాసులు, యాదగిరి. హనుమంతు నాయక్, నాగు నాయక్, అన్పు, అయూబ్, లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి..

పాన్‌గల్,మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి సహకారంతో గ్రామం అభివృద్ధి చెందుతున్నప్పటికీ గ్రామంలో గతంలో ఎన్నో సమస్యలు పేరుకుపోయాయని,మిగిలిన సమస్యలను పరిష్కరించాలంటూ వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సుబ్బయ్య యాదవ్ ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మా ట్లాడుతూ పాన్‌గల్ మండల కేంద్రం నుండి సాగాపూర్ ద్వారా సింగోటం కు డబుల్ రోడునద నిర్మాణం, గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామంలోని హైస్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు, ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలకు ఇప్పించుట తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ గ్రామ ప్రజలతో కలిసి కొల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కాగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభనయలు హలీం పాష, తదితరులు ఉన్నారు.

అవిశ్రాంత పోరాట యోధురాలు మల్లుస్వరాజ్యం..

కల్వకుర్తి, మార్చి 19 ప్రభాతవార్త:తెలంగాణ సామాజిక పోరాట యోధురాలు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, యూటీఎఫ్, కేవీపీఎస్, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎపీ మల్లయ్య మాట్లాడుతూ మల్లుస్వరాజ్యం ధనిక, భూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఆమె దళితులు, అణగారిన వర్గాల కోసం అహర్నిశలు పనిచేశారని, తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో తుపాకి పట్టి నైజం రజకారులకు వ్యతిరేకంగా వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన ధీరవనిత అని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆంజనేయులు, నెహ్రూప్రసాద్, శ్రీనివాసులు, జగన్, కుర్మయ్య, లక్పతీ, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు,ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలి..

అమరచింత,మార్చి 19 ప్రభాతవార్త: జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా కార్యదర్శి ఎండా.కుతుబ్ డిమాండ్ చేశారు. జిల్లాలో శనివారం కురిసిన వర్షాలకు పంటలు, తోటలు, ఇండ్లు దెబ్బతిని నష్టపోయారని వారికి వెంటనే వ్యవసాయ అధికారులతో అంచనాలు రూపొందించాలని కోరారు. కొంకనోనిపల్లిలో రెండు గంటలు వర్షం కురిసిందని రైతు తిరుపతయ్య మరొ కొందరి మిర్చి పంట వనాకు నాని పాడైందని అన్నారు. మూలమల్ల పిన్నంచర్ల తదితర గ్రామాల్లో మామిడికాయలు రాలిపోయాయని అన్నారు. వరి పంటలకు ఎకరానికి రూ.15వేలు, మొక్కజొన్న కు రూ.12వేలు, మిర్చి కి రూ.25వేలు, మామిడితోటకు ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని అన్నారు. పలు గ్రామాల్లో ఆకుకూరలు దెబ్బతిన్నాయని తెలిపారు. దెబ్బతిన్న ఇండ్లకు ప్రభుత్వం ప్రకటించిన రూ.3లక్షలు ఇవ్వాలని కోరారు. పంటల పరిశీలనలో జి.మల్లేష్, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంగంపేట ఆలయ విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ట ..

కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్
మల్దకల్ మండల జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి రాజారెడ్డి

మల్దకల్,మార్చి 19 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం గణపతి, శివలింగం, ఆంజనేస్వామి, నవగ్రహ, బొడ్రాయి, ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవంలో జోగులాంబ గద్వా జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరై మొక్కులు తీర్చుకున్నారు. వీరికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జయమ్మ ఎర్రన్న, మల్దకల్ మండల ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి, ప్రహ్లాదరావు, మలెందొడ్డి సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మలెందొడ్డి మద్దిలేటి, ఇమ్మానుయేల్, ధరూర్ రవి, గణేష్, బోయ వెంకటేష్, నరసింహ, గోపాల్, గోవర్ధన్, జయన్న తదితరులు ఉన్నారు.

బిజెపి పార్టీ విజయానికి బూత్‌స్థాయిలో కృషి చేయాలి..

మక్తల్,మార్చి 19 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో బిజెపి బూత్ స్వశక్తి కరణ్ అభియాన్, భారత రాష్ట్రపతి ప్రసంగం, బిజెపి శక్తికేంద్ర వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఇంఛార్జి కాంతారావు హాజరయ్యారు. కాంతారావు మాట్లాడుతూ బిజెపి సంస్థాగతంగా, బూత్ స్థాయిలో ఎన్నికల విజయానికి, బిజెపి పార్టీ కార్యక్రమంలో ప్రజలను అనుసంధానం చేసేందుకు బలమైన బూత్ నిర్మాణం చేయాలని అందులో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు ఆదేశాల మేరకు ప్రతి బూత్‌లో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్న జరిగిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ విషయంలో బండి సంజయ్ నిరాహార దీక్షకు కూర్చున్న సమయంలో అరెస్టు చేయడం సిగ్గుచేటని కెసిఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి మూడు జిల్లాల ఉపాధ్యాయులు బిజెపి మద్దతు తెలిపిన అభ్యర్థికి పట్టం కట్టారని రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కెసిఆర్ ప్రభుత్వానికి స్వస్తి పలుకుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ప్రభరి సుభాష్‌చందర్‌జీ, నియోజకవర్గ పాలక్ పూనమ్ చందర్ లాహోటి, నియోజకవర్గ ఇంచార్జి కర్నిస్వామి, నియోజకవర్గ సహ ఇంఛార్జి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, మక్తల్ బిజెపి కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు..

-అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

దేవరకద్ర,మార్చి 19 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఆళహరి మధుసూధన్‌కుమార్,ఆళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

ఉద్యమకారుడికి దక్కిన గౌరవం..

-కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మందా రాజేందర్‌రెడ్డి

వంగూరు, మార్చి 19 ప్రభాతవార్త: మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమ నాయకుడు గువ్వల బాలరాజు నాయకత్వంలో అచ్చంపేట నియోజకవర్గంలో పల్లె పల్లెలోని గడప గడపకు తెలంగాణ నినాదాన్ని వినిపించి ప్రజల్లో తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ముందుకు నడిచే విధంగా చైతన్యపర్చేందుకు అహర్నిశలు కృషి చేసిన వంగూరు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మందా రాజేందర్‌రెడ్డికి కల్వకుర్తి మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పదవి అందించడంతో అనాటి ఉద్యమ ఫలితమే నేడు ఈ పదవితో గౌరవం దక్కింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన ఉద్యమ నాయకులకు ఏదో ఒక సందర్భంలో న్యాయం చేస్తూ ఉద్యమ నాయకుల స్ఫూర్తిని, పార్టీ బలోపేతానికి వినియోగించుకుంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు. మందా రాజేందర్‌రెడ్డి వంగూరు మండల జేఏసీ కన్వీనర్‌గా పనిచేస్తూ అన్ని పార్టీల్లోని నాయకులను, యువకులను, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి రహదారులపై వంటావార్పు, జేఏసీ శిబిరాలను ఏర్పాటు చేసి నిరాహార దీక్షలు, కార్యాలయాల బంద్, నిరసనలాంటి ఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేస్తూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అచ్చంపేట ప్రాంతంలో గువ్వల బాలరాజు తెలంగాణ ఉద్యమానికి రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజల్లో చైతన్యం నింపేందుకు కృషి చేస్తే ఆయన అడుగుజాడల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు రైతులను ఏకం చేసేందుకు ప్రత్యేక కృషి చేసిన మందా రాజేందర్‌రెడ్డికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దక్కడం శుభసూచికం. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపికైన మందా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు, నేను చేసిన సేవలను గుర్తించి వైస్ చైర్మన్ పదవి అప్పగించినందుకు ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల హక్కులకు చట్టబద్ధత కల్పించిన పార్టీ తెలుగుదేశం..

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

వనపర్తి టౌన్,మార్చి 19 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం ఉత్సాహంగా, జోరుగా సాగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద అశోక్ పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని, ఆస్థిలో సమాన హక్కులు, మహిళా విశ్వవిద్యాలయాలం, డ్వాక్రా సంఘాలు, దీపం పథకం, రాజకీయ, విద్య, వైద్య రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళలు స్వాలంబన దిశగా అభివృద్ధి చెందేందుకు కృషి చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని ఆదరించాలని రావుల చంద్రశేఖర్ రెడ్డి ని మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు. 22వ వార్డులో ఇంటింటి తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో నందిమల్ల అశోక్ మాట్లాడుతూ నేటివరకు ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు 12వ వార్డులో పూర్తి చేయడం జరిగిందని, ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిందని అన్నారు. మహిళలు వీర తిలకాలు దిద్ది మరోసారి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుటుంటున్నారని అన్నారు. అందుకు అనుగుణంగా వ్యూహాలు రచిస్తున్నామని అంటే రావుల హయాంలో జరిగిని అభివృద్ధి, ఇప్పుడు జరుగుతున్న అవినీతి, అరాచక పాలన గురించి వివరించి మరోసారి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దస్తగిరి, రవి యాదవ్, ఎండి గౌడ్, నందిమల్ల రమేష్, డి.బాలరాజు, కాదర్, ఫారుఖ్, కొత్తగొల్ల శంకర్, అనిల్, వార్డు ప్రజలు భాగ్యమ్మ, లలిత, పారిజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమిని కాపాడుకునేందుకు ప్రణాళిక పోరాటాలకు సిద్ధం..

వేణుగోపాలస్వామి ఆలయ భూమి స్వామి కైంకర్యానికే చెందాల్సిందే.. విలేకరుల సమావేశంలో సంత పరిరక్షణ సమితి..

సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు

పెబ్బేరు,మార్చి 19 ప్రభాతవార్త: వేణుగోపాలస్వామి ఆలయ భూమిని కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆలయ భూమి పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోనెల బాలస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి గుడి భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రతి శనివారం జరిగే సంత స్థలంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ వేణుగోపాలస్వామి భూమిలో గత 40 సంవత్సరాల నుంచి సంత జరుగుతుందనిఅన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పేరిట అప్పట్లో ప్రభుత్వం 30ఎకరాల19 భూమి ఉందన్నారు. చరిత్ర కలిగిన సంత, కొంత స్వార్థపరుల వల్ల భూమి అక్రమార్కుల చేతిలోకి వెళ్లిపోతుందని, పెబ్బేరు సంత పరిరక్షణ సమితి సభ్యులు వాపోయారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, పెబ్బేరు పట్టణ పెద్దలు, యువజన సఘాలు అన్ని కుల సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయిలోనే సంత ప్రసిద్ధి చెందిందని ప్రతి ఏడాది సంత ద్వారా కోట్లాది రూపాయల ఆదాయంతో పురపాలక కేంద్ర అభివృద్ధి చెందడంతో పాటు వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ ఆలయ పూజారులకు ఇచ్చిన ఓవర్సీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని హెచ్చరించారు. ఈనెల 23వతేదీ నుండి స్థలాన్ని కాపాడుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని రోజువారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభనయలు గోనెల సహదేవుడు, దయాకర్ రెడ్డి, ఎల్లస్వామి, చిట్టిబాబు, విజయవర్ధన్ రెడ్డి, మేకల ఎల్లయ్య, బలరాం నాయుడు, వెంకటరమణ, బసవరాజ్‌గౌడ్, వీరారెడ్డి, తో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలు, పెబ్బేరు శ్రీ వేణుగోపాల స్వామి గుడి, భూ పరిరక్షణ సమితి సభ్యులు అందరు పాల్గొన్నారు.

శాసన మండలి డిప్యూటీ స్పీకర్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్‌కు సన్మానం

బండా ప్రకాష్ ను సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్,మార్చి 19 ప్రభాతవార్త: హైదరాబాద్ కర్మన్ఘాట్ చంద్ర గార్డెన్‌లో జరిగిన రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకార సంఘం ఆత్మీయ సమ్మేళనం ప్రకాష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు పాల్గొని ప్రసగించారు. తెలంగాఱణ రాష్ట్రంలోని ముదిరాజ్ మత్స్యకారుల జీవన స్థితిని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత మత్స్యకారులకు చేదోడువాదోడుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ఇందులో బాగంగా ఉచింతంగా చేప పిల్లల పంపిణీ, ప్రమాదంలో మరణించిన మత్స్యకారులకు జీవిత భీమా, మత్స్య సంపద రవాణాకు సభ్యుడిలో పనిముట్లను వాహనాలను అందజేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్ రెడ్డి ప్రాతినిధ్యం ఇస్తున్న వనపర్తి జిల్లాలో వనపర్తి పట్టణంలో అత్యంత విలువైన రూ.మూడు కోట్ల స్థలాన్ని జిల్లా మత్స్యకార సంఘ భవనానికి స్థలం కేటాయించిన ఘనత నిరంజన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ముదిరాజులు అందరు కూడా ఐక్యతతో సామాజిక రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా ఎదగాలని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం మరింత సహకరించాల్సి అవసరం ఉందని అన్నారు. ముదిరాజ్ మత్స్యకారులను బీసీ డీ నుంచి బీసీ ఏ గ్రూపులో కలపాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ, కంచె రవి, టపాకుల మహేష్, పుట్ట బాలరాజు, సుక్క శేకర్, సంద రంగస్వామి, మేకల వెంకటస్వామి, ఉందెకోటి నాగేంద్రం, వాకిటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన డయాబెటిక్ శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కల్వకుర్తి,మార్చి 19 ప్రభాతవార్త:లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అపోలో డయాగ్నోస్టిక్ సెంటర్ సహకారంతో ఆదివారం నిర్వహించి న డయాబెటిక్ శిబిరం విజయవంతమైనట్లు లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 75 మందికి డయాబెటిస్, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, జాయింట్ సెక్రటరి లయన్ మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్ షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పీఆర్ఓ అప్పాయిపల్లి శ్రీనివాస్, గందే శ్రీధర్, గోవింద్, శ్రీనివాస్, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

బిజెపి నాయకుల అరెస్టు

గద్వాల ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త : గట్టుమండలం చిన్నోని పల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలని పరామర్శించడానికి వెళ్లి న బిజెపి నాయకులను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి, సంజీవ్ భరద్వాజ్, టి. రామాంజనేయులు, బండల వెంకట్రాములు, శివ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, రజక నర్సింహులు, తుమ్మల నర్సింహులు, త్యాగరాజు, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, జమ్మిచేడు ఆనంద్, శ్రీనివాస్‌రెడ్డి,సత్యం, ఎం.కె. ప్రవీణ్, మోహన్ యాదవ్, అంజి తదితరులు అరెస్టు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం..

పాన్‌గల్,మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు ద్యోగ యువత ప్రాణాలతో చెలగాట మాడుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుం డి నేటి వరకు వరు స పేపర్ లీకేజీలతో ఆరోపణలు ఎదు ర్కొంటున్న ముఖ్య మంత్రి కేసీఆర్ రాజీనామా చేయా లని కాంగ్రెస్ పార్టీ పిలుపు మే రకు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. లీకేజీ కారకులకు వెంటనే తగిన శిక్ష అమలుపరచాలంటే సంబందిత మంత్రి కూడా వెంటనే రాజీనామా చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఆశపెట్టి చవరికి వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్న ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని డిమాండ్ చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం..

వెల్దండ,మార్చి19 ప్రభాతవార్త:వెల్దండమండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము సాలయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు పోలే వెంకటేష్, అంజయ్య, రామకృష్ణ, నాయకులు తదితరులు ఉన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపికైన జయప్రకాష్‌కు ఘన సన్మానం

వెల్దండ,మార్చి19ప్రభాతవార్త:వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెం దిన మాజీ ఎంపీపీ జయప్రకాష్ కల్వకు ర్తి మా ర్కెట్ కమి టీ డైరెక్టర్‌గా నియ మితులయ్యారు. ఆదివారం జీయా గూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో జయప్రకాష్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా జంగయ్యయాదవ్ మాట్లాడుతూ రాబోవు రోజు

ఎమ్మెల్సీ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేలు...

గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ప్రముఖులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన స్వగ్రామం కల్వకుర్తి పూర్వపు నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్య క్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పోతుగంటి రాములు, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి , వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామ కృష్ణ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లతో పాటు నియోజకవర్గ ప్రముఖ నాయకులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నిర్వహించిన విందు కార్యక్రమంలో పాలు పంచుకొని ఎమ్మెల్సీ దంపతులను ఆశీర్వదించారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే గ్రామాల అభివృద్ధి..

హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి..

పెద్దమందడి,మార్చి 19 ప్రభాతవార్త: ఇందిరమ్మ రాజ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం చిన్నమందడి, అల్వాల, మంగంపల్లి పలు తండాల్లో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారిని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగల్లో తొక్కిందని మండిపడ్డారు. 3ఎకాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారని అన్నారు. ఇకపై మోసపోవద్దని ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ అమలుపరిచే ప్రజలకు అందిస్తుందని భరోసా ఇచ్చారు. గడప గడప కు కాంగ్రెస్ ప్రచారం చేస్తూ రైతు డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్యాస్ సిలిండర్లకు రూ.500, ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.15వేలు, భూమిలేని ఉపాధి కూలీలకు ప్రతి ఏడాదికి రూ.12వేలు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రూ.2500, ధరణి పోర్టల్ రద్దు, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, ఆరోగ్య శ్రీ కి రూ.5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యరెడ్డి, మాజర్ల మాజీ సర్పంచ్ మన్యం, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కొంకి వెంకటేష్, గోపాల్‌పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం.దేవన్న యాదవ్ జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, మాజీ సర్పంచ్ కురుమూర్తి, బాలకృష్ణయ్య, అల్వాల ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రాజు రెడ్డి, బాజా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఆల..

అడ్డాకుల,మార్చి 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సంకరి కృష్ణయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. బీఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రూ.2లక్షల చెక్కును నేరుగా ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయుడు, సీనియర్ నాయకుడు, చంద్రమోహన్ రెడ్డి, సర్పంచ్ లు సంఘం అధ్యక్షుడు జయన్న గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బాలరాజు, విజయ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, జాజుల రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాగర పట్టణ అధ్యక్షుడిగా సూగూరు మురళి సాగర్..

వనపర్తి టౌన్,మార్చి 19 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ సగర భవనంలో ఆదివారం ఏకగ్రీవంగా పట్టణ సగర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షుడుగా సూగూరు మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి గా రావుల వెంకటేశ్వర్లు, కోశాధికారి చీర్ల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షునిగా పోతులపల్లి రాజు, ఉపాధ్యక్షులు చీర్ల శాంతన్న, అంకుల్ మన్యం, గుండి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి రాఘవేందర్ సాగర్, న్యాయ సలహాదారు చెల్లి రాజు సాగర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరు తప్పకుండా సగర సంఘానికి సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బి.ఆంజనేయులు, రాష్ట్ర ఉపధ్యక్షుడు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణుసాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు గుంటి వినోద్ సాగర్చ జిల్లా ప్రదాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు సాగర్, వనపర్తి పట్టణ యూత్ అధ్యక్షులు మహేష్ సాగర్, చీర్ల జనార్దన్ సాగర్, మార్కెట్ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు, చీర్ల గోవర్ధన్ సాగర్, గుంటి బుచ్చన్న సాగర్. చంద్రుడు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి వలస కూలీ మృతి

లింగాల,మార్చి 19 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కిందపడి వలస కూలీ మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన మినిగే లింగస్వామి (35) తనకుటుంబ సభ్యులతో సహా గత ఏడాది క్రితం హైదరాబాద్‌లోని యప్రాల్‌కు జీవనోపాధి కోసం వలస వెళ్లారు.రోజువారి మాదిరిగానే కూలీ పనులు చేయడానికి శనివారం ఉదయం యప్రాల్‌లోని ఓ కాలనీలో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కిందపడి మృతి చెందాడు. మృతునికి భార్య బస్వమ్మ ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజ్‌గౌడ్, ఉపసర్పంచ్ కురుమయ్య, మాజీ వార్డు సభ్యులు లక్ష్మిరాజు, సైదుల్ పాష, ఎదుల శ్రీనివాసులు కోరారు.

కొత్తపల్లిలో బిజెపి నాయకులపై దాడి

బాధితులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య బృందం

మక్తల్,మార్చి 19 ప్రభాతవార్త : మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు తాయప్ప వారి అనుచరులు తీవ్రంగా దాడిచేయడంతో గాయపడ్డ బిజెపి సీనియర్ నాయకులు సోమప్ప, ఇతర నాయకులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.దాడికి పాల్పడ్డ వారిపై వెంటనేచర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం మాగనూరు ఎస్సైని కలిసి నిజనిజాలపై నిగ్గు తేల్చాలని వారి బృందం కోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్, మక్తల్ నియోజకవర్గం ఇంఛార్జి సుభాష్ చంద్రజీ, కన్వీనర్ కర్ణస్వామి, కో కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, కిసాన్‌మోర్చా అధ్యక్షులు దేవారెడ్డి, నరసింహారెడ్డి, ఎంపిటిసి బలరాంరెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట్‌రాములు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డికి సన్మానం

మక్తల్,మార్చి 19 ప్రభాతవార్త : హైద్రాబాద్,రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా నూతనంగా ఎన్నికైన ఎవిఎన్ రెడ్డిని హైదరాబాద్‌లోని కేశవ మెమోరియల్ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) మక్తల్ మండల పక్షాన ఘనగా సన్మానించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, మండల గౌరవ అధ్యక్షులు భీండరెడ్డి, మండల అధ్యక్షులు రవిందర్, మండల సమన్వయకర్త నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ..!

కాంగ్రెస్ జోడోయాత్రలో మాజీ ఎమ్మెల్యే సంపత్

ఇటిక్యాల,మార్చి 19 ప్రభాతవార్త : దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివస్తే రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ, 5 లక్షలతో ఇంటి నిర్మాణం, అర్హులైన వారికి ఇంట్లో ఇద్దరికి వృద్ధాప్య పింఛన్లు, 5 లక్షల రూపాయలతో ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు, కొత్త ఉద్యోగాల నియామకం, కాంగ్రెస్ పార్టీ చేపట్టి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రజలకు వివరించారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని శేకుపల్లి, దువాస్‌పల్లి, సాసనూల్, వీరాపురం, కారపాకుల, గార్లపాడు గ్రామాలలో పర్యటించి గ్రామాలలోని కాలనీలలో ప్రజలతో మమేకమై తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనేఅన్ని వర్గాల ప్రజలకు న్యాయం, సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందుతాయన్నారు. అంతేకాక నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 9 ఏళ్లుగా కెసిఆర్ పాలనలో గిట్టుబాటు ధరలు, నిరుద్యోగ భృతి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని అలాగే కేంద్ర బిజెపి పార్టీ కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతుందని విమర్శించారు. ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా కళ్లలో ఆరబెట్టిన ఎండుమిర్చి పంట వర్షానికి తడవగా ఎండుమిర్చిని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పరిశీలించారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్‌లీకేజీలో సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల హస్తం..

కల్వకుర్తి, మార్చి 18 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు పేపర్ లీకేజీలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజీ విషయంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్తిగా విఫలమైందని, పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించి టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగ ప్రకటనలు చేయించి పరీక్షల ముందే పేపర్‌లీకేజీలు చేయించి నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారు మండిపడ్డారు. ఒక్కొ అభ్యర్థికి రూ.1లక్ష నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఆంజనేయులు, శ్రీధర్‌రెడ్డి, గోపాల్, శేఖర్, సైదులుయాదవ్, నానియాదవ్, దాస్యనాయక్, కరుణ్, అనిల్, అరిఫ్, మాలిక్, గణేష్ ఉన్నారు.

కల్వకుర్తిలో నిరసన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వెల్దండలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వెల్దండలో...

ప్రశ్నపత్రాల లీకేజికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కలపల్లి శేఖర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తూ, నోటిఫికేషన్లు వేసి పేపర్ లీకేజీలకు పాల్పడి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, నరేష్, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, తిరుపతిరెడ్డి, తౌర్యనాయక్, శ్రీను, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

5 ఏళ్లకు బిటి రోడ్డు పనులకు మోక్షం..!

5 కి.మీ. దూరం అస్తవ్యస్తంగా పాడైపోయిన బిటిరోడ్డు

గుంతల రోడ్డుపైనే అవస్థలు పడుతూ ప్రయాణించిన ప్రయాణీకులు

కొత్త బిటిరోడ్డు పనులకు 3 కోట్ల 20 లక్షలు నిధులు మంజూరు

ఎట్టకేలకు ప్రారంభమైన బిటి రోడ్డు పనులు

ఇటిక్యాల,మార్చి19 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉదండపురం గ్రామం నుంచి ఇటిక్యాల మండల కేంద్రానికి వెళ్లే 6 కి.మీ. బిటి రోడ్డు పూర్తిగా పాడైపోయి సుమారు రెండు ఫీట్ల లోతు మరోచోట 3 ఫీట్ల లోతువరకు గుంతలు పడి పాడైపోయిన రోడ్డుపైనే ఐదేళ్లుగా సుమారు 10 గ్రామాల ప్రజల ఈ రోడ్డుపైనే అవస్థలు పడుతూ ప్రయాణించి అలసిపోయారు. పాడైపోయిన బిటిరోడ్డు స్థానంలో కొత్త బిటిరోడ్డు నిర్మాణం చేసేందుకు ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద 3 కోట్ల 20 లక్షల రూపాయల నిధులు మంజరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు తెలిపారు. ఈ నిధులతో ఐదున్నర కి.మీ. దూరం కొత్త బిటిరోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఇందులో 6 కల్వర్టుల నిర్మాణ పనులు కూడా చేయాల్సి ఉందని ఏఈ తెలిపారు. ఏడాది కిందట బిటిరోడ్డు పనులకు నిధులు మంజూరు మూడుసార్లు పంచాయతీరాజ్ శాఖ అధికారులు టెండర్లు నిర్వహించగా గుత్తేదారులు ఎవరు పాల్గొనక పోవడం వల్ల పనులు కొనసాగలేదు. 15 రోజుల క్రితం 4వసారి టెండర్లు నిర్వహించగా గుత్తేదారులు పాల్గొని టెండర్ దక్కించుకున్నారు. దీంతో ఉదండాపురం గ్రామం నుండి మండల కేంద్రానికి పాడైపోయిన రోడ్డు స్థానంలో కొత్త బిటి రోడ్డు పనులను 2 రోజుల క్రితం పాత బిటిని తొలగించే పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పనులు ప్రారంభసమయంలో పంచాయతీరాజ్ ఈఈ ఆంజనేయులు, డీఈ సలీం, ఏఈ పాండురంగారావు పనులను పరిశీలించి సకాలంలో పనులను పూర్తి చేయాలని పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని గుత్తేదారులను ఆదేశించారు. అయితే ఈ రోడ్డు పనులు చేసేందుకు 2018 ముందస్తు ఎన్నికల సమయంలో 1 కోటి 10లక్షల రూపాయల నిధులు మంజూరు అయిన గుత్తేదారులు పనులు చేపట్టేందుకు ఎవరు ముందుకు రాలేకపోయారు. ఈ సందర్భంగా 2021 సంవత్సరంలో ఆ నిధులను షాబాద్ నుండి చాగాపురం గ్రామం వరకు కొత్త బిటి రోడ్డు పనును స్థానిక ఎమ్మెల్యే కేటాయించారు. దీంతో ఉదండాపురం గ్రామం నుండి ఇటిక్యాల మండల కేంద్రానికి, గద్వాల, ఎర్రవల్లి చౌరస్తా వైపు వెళ్లాలంటే దాదాపు 10 గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపైనే ప్రయాణం చేస్తూ ఉంటారు. ఐదేళ్లుగా గుంతలమయంగా మారిన రోడ్డుపైనే అవస్థలు పడుతూ ప్రయాణించారు. అంతేకాక గద్వాల నుండి వావిలాల శాంతినగర్ వరకు గద్వాల డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఈ రోడ్డుపైనే ప్రతిరోజు మూడుసార్లు ప్రయాణించి ప్రయాణీకులను ఆయా గ్రామాలకు చేరుస్తుంది. ఎట్టకేలకు 6 కి.మీ. మేర 3 రోజుల క్రితం ప్రారంభం కావడంతో పనులు సకాలంలో పూర్తయితే 3 నెలల్లో ఈ రోడ్డుపై 10 గ్రామాల ప్రజలు సురక్షితంగా ఆయా పట్టణాలకు ప్రయాణించే వీలు కలుగుతుంది. కొత్త బిటి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఇటిక్యాల మండల కేంద్రం, ఎర్రవల్లి చౌరస్తా, పెబ్బేరు వంటి ప్రాంతలకు వెళ్లాలంటే వెంకటాపురం, యాదిన్నె వావిలాల సాతర్ల, ఉదండాపురం, ఎల్కూరు తదితర గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, వాహనాలు షాబాద్ గ్రామం మీదుగా ఇటిక్యాల రైల్వే స్టేషన్ లేదా వేముల గ్రామం మీదుగా జాతీయ రహదారిపై చేరుకుని ప్రయాణిస్తే పనులు చేసేందుకు అంతరాయం కలుగదని అధికారులు గుత్తేదారులు ప్రయాణీకులను కోరుతున్నారు.

గుంతలమయంగా మారి పాడైపోయిన ఉదండాపురం గ్రామ బిటి రోడ్డు

పాత బిటిని జెసిబిల ద్వారా తొలగిస్తున్న జెసిబి మిషన్లు

ప్రజల సంక్షేమమే, గ్రామాలాభివృద్ధి తన ధ్యేయం...

-కొట్ర గ్రామంలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, మార్చి 19 ప్రభాతవార్త: ప్రజల సంక్షేమం, గ్రామాలాభివృద్ధే తన ధ్యేయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందంరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలం కొట్ర గ్రామంలో ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాఘవేందర్‌రెడ్డికి అపూర్వ ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులతో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అసంపూర్తిగా నిలిచి పోయిన దేవాలయాలను పరిశీలించారు. గౌడ కులస్తుల అరాధ్య దైవం కాటమయ్య దేవాలయం, యాదవ సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ దేవాలయంతో పాటు పోచమ్మ ఆలయాలాభివృద్ధికి అన్ని విధాలు గా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు తెలుసునని, కష్టాల్లోని ఎదిగి ఈ రోజు ఈస్థాయిలో ఉన్నానని,గత 20సంవత్సరాలుగా అమెరికాలో ఉండి ఇక్కడి ప్రజలకు సేవా చేయాలనే ఉద్దేశ్యంతో పౌరసత్వాన్ని వదులుకొని వచ్చానని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధికి ఫౌండేషన్ ద్వారా విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనను అన్ని విధాలుగా ప్రొత్సహిస్తున్న ప్రజలకు రాబోవు రోజుల్లో వారికి మరింత విశేషమైన సేవలు అందించడానికి ముందుంటానన్నారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డిని గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, గ్రామస్తులు అల్లాజీ, శ్రీనివాసులు, ఆంజనేయులు, రవీందర్, నాగరాజుగౌడ్, రవీందర్‌యాదవ్, మల్లేష్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పులిగుట్టపై ఎమ్మెల్యే నక్కజిత్తుల ఆటలు సాగనివ్వం..

తీరు మార్చుకోకపోతే గ్రామాల్లో తిరగనివ్వం.. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల పై రాచాల ఫైర్..

వనపర్తి ప్రతినిధి,మార్చి 19 ప్రభాతవార్త: పులిగుట్టపై దేవరకద్ర ఎమ్మెల్యే నక్కజిత్తుల ఆటలు సాగనివ్వమని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో అమడబాకుల గ్రామస్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమడబాకుల గ్రామస్తులు పులిగుట్ట మైనింగ్ తవ్వకాలకు వ్యతిరేకంగా గత 40రోజుల నుండి ఆందోళన చేస్తుంటే ఏనాడు పట్టించుకోని ఎమ్మెల్యే శనివారం గ్రామానికి వచ్చి అటు ఇటుగానీ హామీ ఇచ్చాడే తప్ప స్పష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు. ఆర్డీఓ, ఎంఆర్ఓ లను పిలిపించిన ఎమ్మెల్యే దీనంతటికి కారణమైన మైనింగ్ అధికారిని ఎందుకు పిలువలేదని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే, జడ్పీ వైస్ చైర్మెన్ కాంట్రాక్టర్ల వద్ద ముడుపులు తీసుకున్నారు కాబట్టే కాంట్రాక్టర్లను, మైనింగ్ అధికారులను పిలవకుండా తూతూ మంత్రంగా వచ్చి ముసలి కన్నీరు కార్చి వెళ్లారని ఆరోపించారు. మీరు తప్పు చేయకుంటే ఇక్కడికి రావడానికి భయమెందుకని, భారీ ఎత్తున బలగాలను రప్పించాల్సిన అవసరం ఏముచ్చిందని అన్నారు. ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి అధికార యంత్రంగాం చేతుల్లో పెట్టుకున్న మీరు అక్రమ మైనింగ్ అపాల్సింది పోయి..అండగా ఉంటానని చెప్పడం మీ చేతకానీ తనానికి నిదర్శనమని అన్నారు. మీ సహకారం లేనిదే పోలీసు బలగాలతో కాంట్రాక్టర్లు, మైనింగ్ తవ్వకాలకు ప్రయత్నించారా అని, మీ నాటకాలు, బూటకాల మాటలతో ఇంకెన్నాళ్లు ప్రజలను మభ్యపెడతారని మండిపడ్డారు. మైనింగ్ తవ్వకాలకు అన్ని అనుమతులు ఉన్నాయని, రెన్యువల్ అయ్యిందని, కోర్టు తీర్పుకు అనుగణంగా వచ్చేలా చూస్తూ, సగం ఖర్చులు నేనే భరిస్తా అని ప్రగల్భాలు పలికిన మీరు దమ్ముంటే మైనింగ్ తవ్వకాలకు సంబందించి రెన్యువల్ చేసిన సర్టిఫికేట్ చూపాలని సవాల్ విసిరారు. రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్న మీరు కమీషన్లకు అలవాటు పడి, సమస్యపై కనీస అవగాహన లేకుండా వచ్చి ఏది పడితే అది మాట్లాడి నవ్వులపాలు కాకుండా కొంచెం జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని హితవు పలికారు. ఇకనైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కరానికి కృషి చేయాలని లేనిపక్షంలో గ్రామాల్లో తిరగన్వివోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ అడ్డాకుల కన్వీనర్ శేఖర్ గౌడ్, అమడబాకుల మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, ప్రకాష్ శెట్టి, మందడి నగేష్, వాకిటి వెంకటేష్, వారాల శేఖర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో మంత్రి అవినీతి పాలన నచ్చకనే నాయకులు రాజీనామాలు..

వనపర్తి టౌన్,మార్చి 19 ప్రభాతవార్త: వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామంలో బీజేపీ జిల్లా ప్రదాన కార్యదర్శి డి.నారాయణ నాయకత్వంలో యువ నాయకుడు గాంధీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళలు, యువకులు పార్టీలో చేరగా వారికి బీజేపీ నాయకులు బి.కృష్ణ, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, డి.నారాయణ లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. గ్రామంలో నూతనంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పతనం తాజాగా జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఏవిఎస్ రెడ్డి